తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

ఖమ్మం - నల్లగొండ

భద్రాద్రి కొత్తగూడెం సూర్యపేట యాద్రాద్రి భువనగిరి

శనివారం 04 అక్టోబర్ 2025 | పేజీలు : 8




# జాతరకు తరలివచ్చిన జనం

○కోటమైసమ్మ తల్లిని దర్శించుకున్న ప్రముఖులు ○జాతరలో ధరల మోత



**కారేపల్లి, ఆక్టోబర్ 03 (జనంసాక్షి) :** దసరా సందర్భంగా ఖమ్మం జిల్లా, సింగరేణి మండలం, ఉసిరికాయలపల్లి కోటమైసమ్మ తల్లి ఆలయ ప్రాంగణంలో గురువారం జాతర ఘనంగా ప్రారంభమైంది. ఐదు రోజులు పాటు రాత్రి పగలు నిరంతరాయం సాగే ఈ జాతర కు జనం తరలివస్తున్నారు. రెండోవ రోజు శుక్రవారం అమ్మవారిని దర్శనానికి జనం క్యూ కట్టారు. ఆలయ వద్ద వాహన పూజకు విశేష ప్రాముఖ్యత ఉండటంతో భక్తులు వాహనలకు పూజ చేయించుకోవటానికి అధికంగా పోటీలు పడ్డారు. వాహన పూజకు భక్తులు అధిక ప్రాధాన్యత ఇస్తుండటంతో దేవదాయశాఖ దానికి అనుగుణంగా ఏర్పాట్లను చేసింది. వాహన పూజకు ప్రత్యేకంగా అర్చకులను నియమించారు. జాతరలో ఏర్పాటు చేసిన వినోద సాధనాలైన టవర్ రైడర్, రేంజర్ రైడర్, జాయింట్ విల్స్, కొలంబో, సోలంబో, క్రాస్ వీల్, డ్రాగన్ ట్రైన్ వంటి వాటిలో విహరిస్తూ యువత కేరింతలు కొట్టారు. జాతరలో బూరల హోరు, యువత ఈలల శబ్దంతో జాతర ప్రాంగణం సందండిగా మారింది. పోలీసులు ట్రాఫిక్‌ను నియంత్రస్తూ వాహనాలను పోలంపల్లి క్రాస్ రోడ్‌లోని కోటమైసమ్మ తల్లి ఆర్చి వద్దనే వాహనాలను నిలిపి వేస్తున్నారు. అక్కడి నుండి భక్తులు నడకనే రావాలని కోరుతున్నారు. జాతరలో ఆవాంచనీయ ఘటనలు జరగకుండా 24 గంటలకు ప్రత్యేక పోలీసు బంధోబస్తు నిర్వహిస్తున్నట్లు సింగరేణి సీఐ తిరుపతిరెడ్డి, ఎస్సై బైరు గోపిలు తెలిపారు. జాతరలో అనుమానిత వ్యక్తుల సమాచారంను వెంటనే పోలీసులకు తెలియజేయాలని కోరారు. జాతరలో వైద్యశాఖ ప్రత్యేక వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి భక్తులకు నిరంతరం వైద్య సేవలందిస్తుంది.

**కోటమైసమ్మతల్లి ఆలయంలో ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు**

దసరా జాతర సందర్భంగా కోటమైసమ్మ తల్లిని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, ఎమ్మెల్సీ తాతా మధు,ఇన్‌కం ట్యాక్స్ కమీషనర్ లావుడ్యా జీవన్‌లాల్, ఇల్లందు మాజీ మున్సిపాల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వర్లు లు కుటుంబ సభ్యులతో కలిసి కోటమైసమ్మ ఆమ్మవారిని దర్శించుకున్నారు. వారికి ఆలయ ఆధికారులు

మిగతా 2లో



## స్థానిక సంస్థల ఎన్నికలలో సత్తా చాటడమే కాంగ్రెస్ ఏకైక లక్ష్యం

అశ్వరావుపేట అక్టోబర్3, (జనంసాక్షి): పార్టీ నిర్మాణం కోసం కష్టపడ్డ ప్రతి ఒక్కరికి కచ్చితంగా గుర్తింపు ఉంటుంది.అశ్వారావుపేట మండలం వినాయకపురం చిలకలగండి ముత్యాలమ్మ అమ్మవారి ఆలయ ప్రాంగణంలో ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశంలో మండలంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ముందున్న జడ్పీటీసీ ఎంపీటీసీ గ్రామపంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయాన్ని సాధించేందుకు విధివిధానాల గురించి పార్టీ శ్రేణులకు స్పష్టమైన దిశానిర్దేశం చేశారు పార్టీ బలాన్ని గ్రామ స్థాయి నుంచి మరింతగా పెంపొందించు కోవాలని కార్యకర్తలందరూ సమిష్టిగా పని చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

## మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి కన్నుమూత

○ఐదుసార్లు ఎమ్మెల్యేగా ఎన్నికైన ఆర్డీఆర్

○ నేడు తుంగతుర్తిలో అంత్యక్రియలు





# అంబరాన్నంటిన దసరా సంబురాలు

## పాల్గొని పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే కుందూరు జయవీర్ రెడ్డి



**హాలియా, అక్టోబర్ 3 జనంసాక్షి :** విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకొని అనుమల మండలంలో భక్తులు పండుగ ఘనంగా నిర్వహించారు. హాలియాలో నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జయవీర్ రెడ్డి రామాలయంలో పూజలు నిర్వహించి భారీ ర్యాలీతో మంగళ వాయిద్యాలతో బాణసంచా కాలుస్తూ జమ్మి చెట్టు వద్దకు చేరుకొని పూజలు నిర్వహించి రావణ దాహన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజలతో మమేకమై సెల్ఫీలు దిగుతూ దసరా శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మలిగి రెడ్డి లింగారెడ్డి, కాకునూరు నారాయణ గౌడ్, చింతల చంద్రా రెడ్డి, కుందూరు వెంకటరెడ్డి, చిట్టిపోలు యాదగిరి, వెంపటి శ్రీనివాసు, రాజా రమేష్, పొదిలి కృష్ణ, పాండు నాయక్, చీదళ్ళ లింగయ్య, తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో అన్నదమ్ముల దుర్మరణం





**తుంగతుర్తి అక్టోబర్ 3 (జనంసాక్షి)** తాము ప్రయాణం చేస్తున్న బైకు అదుపుతప్పి ప్రమాదవశాత్తు కింద పడడంతో ఇద్దరు అన్నదమ్ములు మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని బండ రామారం స్టేజ్ వద్ద గురువారం రాత్రి చోటుచేసుకుంది బంధువులు తెలిపిన వివరాల ప్రకారం తిరుమలగిరి మండలం మాలిపురం గ్రామానికి చెందిన వేముల దేవయ్య మంగమ్మ దంపతులకు చెందిన ఇద్దరు కుమారులు వేముల నాగరాజు( 26) గత డిసెంబర్ లో పోలీస్ కానిస్టేబుల్ గా ఎంపికై హైదరాబాదులో విధులు నిర్వహిస్తున్నాడు రెండవ కుమారుడు వేముల కార్తీక్ (24) డ్రైవర్ గా పని చేస్తున్నాడు ఈ క్రమంలో దసరా పండుగ రోజున వండిన వంటకాలను తుంగతుర్తి మండల కేంద్రంలోని తన అమ్మమ్మ కు ఇచ్చి తిరుగు ప్రయాణంలో వస్తుండగా బండ రామారం స్టేజి వద్ద బైకు అదుపుతప్పి కింద పడడంతో కార్తీక్ అక్కడికక్కడే చనిపోగా నాగరాజు కు తీవ్ర గాయాలయ్యాయి దీంతో అతడిని సూర్యాపేట ఏరియా ఆసుపత్రికి తరలించి అక్కడి నుండి కామినేని ఆసుపత్రికి తరలించారు అతడు కూడా చికిత్స పొందుతూ మరణించాడు మృతిచెందిన సోదరులకు ఇంకా వివాహం కాలేదు. ఉద్యోగం రావడంతో ఆ ఇంట్లో సంతోషాలు వ్యక్తం కాగా ఉద్యోగం వచ్చి సంవత్సరం గడవక ముందే నాగరాజు మృతి చెందడం తమ్ముడు కార్తీక్ కూడా మృత్యువాత పడటం పట్ల అందరినీ కలిసి చేసింది పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# అంబరాన్నంటిన దసరా సంబురాలు

## పాల్గొని పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే కుందూరు జయవీర్ రెడ్డి







ఆలయ మర్యాదలతో స్వాగతం ఫలికారు. ఆలయంలో వారు ప్రత్యేక పూజలు చేశారు. భక్తులకు ఎలాంటి ఆసౌకర్యం కల్గకుండా ఆలయ చైర్మన్ డాక్టర్ పర్సా పట్టాభి రామారావు, ఈవో కొండకింది వేణుగోపాలాచార్యులు దగ్గరుండి జాతరను పర్యవేక్షిస్తున్నారు. అమ్మవారికి ప్రత్యేక పూజలను ప్రధాన అర్చకులు కొత్తలంక కైలాస శర్మ ఆధ్వర్యంలో వేద పండితులు నిర్వహిస్తున్నారు.

**జాతరలో ధరల మోత**

కోటమైసమ్మ తల్లి జాతరలో విపరీతమైన ధరల తో భక్తులు విస్మయం చెందారు. కొబ్బరికాయ ధర రూ.60, బంగు పేలాలు రూ.50, వాహన పూజ వస్తువుల ధర రూ.400 ఉండటంతో భక్తులు ఇబ్బందులు పడుతున్నారు. టెండర్ సమయంలో ధరల నియంత్రణపై ఎలాంటి అంక్షలు లేక పోవటంతో పాటదారులు ఇష్టం వచ్చినట్లు ధరలకు అమ్మకాలు సాగిస్తున్నారు. వినోధ సాధనాలైన టవర్ రైడర్, రేంజర్ రైడర్, జాయింట్ విల్స్, కొలంబో, సోలంబో, క్రాస్ వీల్, డ్రాగన్ ట్రైన్ వంటి వాటి ధరలు నిర్వాహకులు ఇష్టం వచ్చినట్లు పెంచేస్తున్నారు. రేండేళ్లక్రితం రూ.60 ఉన్న వీటి ధరలు గతేడాది. రూ.80, ఈ ఏడాది ఏకంగా రూ.100 పెంచారు. దీంతో ఇంటిల్లిపాది వినోదానికి దూరం అవుతున్నారు. కేవలం యువకులు, పిల్లలు మాత్రమే వాటిలో విహరిస్తున్నారు.

## గేటుకారేపల్లి ఆలయ మార్గానికి రూ.2 లక్షల వ్యయంతో 18 విద్యుత్ స్తంభాలు, వైర్లు, ఎల్ఈడి బల్బులు ఏర్పాటు

### దాత మంద అప్పారావును అభినందించిన గ్రామస్తులు



**కారేపల్లి, ఆక్టోబర్03(జనంసాక్షి) :** సింగరేణి మండలం, గేటు కారేపల్లి లోని ఉమా సమేత రామలింగేశ్వర స్వామి ఆలయ మార్గానికి మంద అప్పారావు విద్యుత్ స్తంభాలు, వీది లైట్లు వితరణ చేశారు. శివాలయం గ్రామానికి కిలోమీటర్ దూరం ఉండి భక్తులు రాత్రి సమయంలో ఆలయానికి వెళ్లటానికి ఇబ్బందులు పడుతున్నారు. కార్తీక మాసం, శివరాత్రి, ఇతర పర్వదిన సమయంలో వందలాది భక్తులు ఈ ఆలయాన్ని సందర్శిస్తారు. శివాలయ మార్గం చీకటి గా ఉండి విష పురుగుల కాట్లకు భక్తులు గురి అవుతున్నారు. దీనిని దృష్టి ఉంచుకోని గేటుకారేపల్లికి చెందిన రైతు మంద అప్పారావు సుమారు రూ.2 లక్షల వ్యయంతో 18 విద్యుత్ స్తంభాలు, వైర్లు, ఎల్ఈడి బల్బులు ఏర్పాటు చేయించారు. ఈ విద్యుత్ లైనుకు విద్యుత్ అధికారులు విద్యుత్ సరఫరా ప్రారంభించటంతో శుక్రవారం గ్రామస్తుల వీధి లైట్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యుత్ స్తంభాలు, లైట్లకు వితరణ చేసిన మంద అప్పారావును గ్రామస్తులు అభినందించారు. ఈ కార్యక్రమంలో దాత మంద అప్పారావు, గ్రామ పెద్దలు సాయిన్ని తిరుపతయ్య, గుడిపూడి నరసయ్య, చెరుకూరి వెంకటేశ్వర్లు, మూడు శ్రీను, సాయిన్ని తిరుపతిరావు, తదితరులు పాల్గొన్నారు.

## కారేపల్లి మండలంలో రోడ్డు ప్రమాదాలు పలువురికి గాయాలు

**కారేపల్లి, ఆక్టోబర్03(జనంసాక్షి) :**
రోడ్డు ప్రమాదాలలో పలువురి వ్యక్తులకు గాయాలైన ఘటన గురువారం రాత్రి చోటుచేసుకుంది. కామేపల్లి మండలం లాల్యతండాకు చెందిన లావుడ్యా గణేష్, భూక్యా వీరబాబులు కోటమైసమ్మ తల్లి జాతరకు మోటరై సైకిల్‌పై వెళ్ళి తిరిగి వస్తుండగా గాంధీపురం రైల్వే గేటు వద్ద మోటర్ సైకిల్ అదుపుతప్పి క్రిందపడింది. దీంతో ఇరువురికి గాయాలైనాయి. వారిని 108 ద్వారా ఖమ్మం ఆసుపత్రికి తరలించి చికిత్స నిర్వహిస్తున్నారు. కారేపల్లి చర్చి కాలనీ సమీపంలో ఆటో, కారు ఢీ కొన్న ప్రమాదంలో రోడ్డుపై ప్రయాణిస్తున్న మహిళ కుసుమనూరి కాంతమ్మ కు తీవ్రగాయాలు కాగా మరో ఇద్దరికి గాయాలైనాయి.

## కాంగ్రెస్ కు మాజీ సర్పంచ్ స్రవంతి రాజీనామా



**కారేపల్లి, ఆక్టోబర్03(జనంసాక్షి) :**
కాంగ్రెస్ పార్టీకి సింగరేణి మాజీ సర్పంచ్ ఆదెర్ల స్రవంతి రాజీనామా చేశారు. దీనికి సంబంధించి ఆమె ప్రకటనను మీడియా కు పంపినారు. సింగరేణి మండలంలో కాంగ్రెస్ పార్టీలో వర్గ విభేదాలతో విసిగి, కార్యకర్తలకు సరైన గుర్తింపు లభించక పోవటంతో ఆ పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు ఆమె ప్రకటించారు. మండల కాంగ్రెస్‌లో అధిపత్య పోరు, పార్టీలో సమన్వయ లోపం తో సామాన్య కార్యకర్తలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. సింగరేణి మేజర్ గ్రామపంచాయతీకి సర్పంచ్‌గా అనేక అభివృద్ధి పనులు చేసి గుర్తింపు తెచ్చిన మండల నాయకత్వం కార్యక్రమాలకు ఆహ్వానించటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. పార్టీలో వర్గ విభేదాలతో విసిగి కాంగ్రెస్‌కు రాజీనామా చేస్తున్నట్లు భవిష్యత్తు కార్యాచరణ తర్వాత ప్రకటిస్తానని తెలిపారు.



## ఆర్యవైశ్యులందరికీ అందుబాటులో ఉండేలా వాసవి భవన్ నిర్మాణం

### సూర్యాపేటలో ఘనంగా వాసవి భవన్ ట్రస్ట్ నూతన నిర్మాణానికి శంకుస్థాపన

**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):**
ఆర్యవైశ్యులందరికీ అందుబాటులో ఉండేలా వాసవి భవన్ నిర్మాణం చేపట్టాలని సుధాకర్ గ్రూప్ ఆఫ్ ఇండస్ట్రీ ఎండీ మీలా మహదేవ్ అన్నారు.శుక్రవారం జిల్లా కేంద్రంలోని జమ్మిగడ్డలో వాసవి భవన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్మిస్తున్న వాసవి భవన్ నూతన భవన నిర్మాణ శంకుస్థాపన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా వాసవి భవన్ ట్రస్ట్ అధ్యక్షులు తోట శ్యాంప్రసాద్ తో కలిసి మాట్లాడారు.వాసవి భవన్ సూర్యాపేట పట్టణంలో సేవా కార్యక్రమాలకు వేదిక కానుందని అన్నారు.వ్యాపారులకు సమాచారం, శిక్షణ ఇవ్వడానికి, సెమినార్ ల నిర్వహణకు, జీఎస్టీ వంటి వాటిపై అవగాహన సదస్సులు నిర్వహించడానికి వాసవి భవన్ కేంద్రంగా ఉంటుందని వారు తెలిపారు.కరోనా సమయంలో వాసవిభవన్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించామని, పేదలకు నిత్యావసర సరుకులు పంపిణీ చేసినట్లు తెలిపారు. మహిళలు కుట్టు మిషన్ల ద్వారా మాస్కులు తయారుచేసి కరోనా సమయంలో ప్రజలకు అందజేసినట్లు తెలిపారు.ఈ భవన నిర్మాణానికి సహకరిస్తున్న వారందరికీ ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్య సంఘం అధ్యక్షులు వెంపటి వెంకటేశ్వర్లు, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ వంగవీటి రామారావు,వాసవి భవన్ ట్రస్ట్ సెక్రటరీ బిక్కుమల్ల కృష్ణ,ట్రెజరర్ మిర్యాల సుధాకర్,కోటగిరి రాధాకృష్ణ, ఇమ్మడి సోమనర్సయ్య, కక్కిరేణి చంద్రశేఖర్, సింగిరికొండ రవీందర్,రాచర్ల కమలాకర్, రాచర్ల వెంకటేశ్వరరావు, కలకోట లక్ష్మయ్య,రాచకొండ శ్రీనివాస్,పలువురు ఆర్యవైశ్య ప్రముఖులు పాల్గొన్నారు.

## రామ్ కో సిమెంట్ ఆధ్వర్యంలో భక్తులకు ప్రసాదం పంపిణీ

**సూర్యాపేట (జనంసాక్షి):**
విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని జమ్మిగడ్డలో గల మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన శమీ పూజ కార్యక్రమంలో పాల్గొన్న భక్తులకు రామ్ కో సిమెంట్ కంపెనీ డీలర్ తల్లాడ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఉచిత ప్రసాదాన్ని పంపిణీ చేశారు. మాజీమంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి, రాష్ట్ర టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి ఆయనను అభినందించారు.ఈ సందర్భంగా రామ్ కో సిమెంట్ డీలర్ తల్లాడ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గత 15 సంవత్సరాలుగా రామ్ కో కంపెనీ ఆధ్వర్యంలో సుమారు పదివేల మందికి ఉచిత ప్రసాదంను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు.రామ్ కో సిమెంట్ కంపెనీ సమాజ సేవా కార్యక్రమాలను కూడా నిర్వహిస్తున్నట్లు కొనియాడారు.ఈ కార్యక్రమంలో రామ్ కో టెక్నికల్ ఆఫీసర్ బాలకృష్ణ, సేల్స్ ఆఫీసర్ శంకర్ తదితరులు పాల్గొన్నారు.



## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

**మాడ్గులపల్లి అక్టోబర్ 03 (జనంసాక్షి):**
మాడ్గులపల్లి మండలం బొమ్మకల్ గ్రామానికి చెందిన కొమ్ము రాజయ్య గత.కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ గురువారం మృతి చెందడంజరిగింది.గ్రామపంచాయితీ తాజామాజీ సర్పంచ్ మండల సర్పంచులఫోరం అధ్యక్షుడు మారుతి వెంకట్ రెడ్డి శుక్రవారం కొమ్ము రాజయ్య మృతదేహాన్ని సందర్శించి మృతదేహం పై పూల మాలవేసినివాళులర్పించారు.అనంతరం.మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి రూ .5000 నగదు ఆర్థిక సహాయంఅందజేశారు.ఈకార్యక్రమం లో గ్రామ ప్రముఖులు నక్కసైదులు, మరసాని రాఘవరెడ్డి,కొమ్ము అశోక్,కాతోజు వెంకన్న , రెడ్డపాక నగేష్, నూకపంగా శ్రీనివాస్, కొమ్ము దుర్గయ్య, కేషబోయిన వెంకన్న పెరుమాళ్ళ పెంటయ్య తదితరులు పాల్గొన్నారు.



### హెల్పింగ్ హాండ్స్, స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో

# శీతల పానీయాలు ,సీట్లు పంపిణీ



**వేములపల్లి అక్టోబర్ 03 (జనంసాక్షి):** విజయదశమిదసరాపర్వదినాన్నిపురస్కరించుకొని గురువారంవేములపల్లి మండల కేంద్రంలో హెల్పింగ్ హాండ్స్ వేములపల్లి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో జమ్మికి వెళ్లే గ్రామ ప్రజలకు శీతల పానీయాలు,స్వీట్స్పంపిణీచేసిదసరాశుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా హెల్పింగ్ హాండ్స్ వేములపల్లి స్వచ్ఛందసంస్థ అధ్యక్షుడు మహమ్మద్ అమీర్ షరీఫ్ ,ప్రధాన కార్యదర్శి డాక్టర్. షేక్ జావిద్,మాట్లాడుతూమతసామర స్యాన్ని పెంపొందించి గ్రామంలో స్నేహపూర్వక వాతావరణంలో హిందువులు ముస్లింలు కులమతాలకు అతీతంగా కలిసిమెలిసి జీవించాలనే సదుద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. వేములపల్లి ఎస్ఐ డి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ తెలంగాణ సాంస్కృతి సాంప్ర దాయానికి ప్రతికలు పండుగలని ప్రతి పండుగనుగ్రామ ప్రజలందరూ కుటుంబ సమేతంగా కలిసిమెలిసి సంతోషంగా జరుపు కోవాలన్నారు. ఈ కార్యక్రమంలో హెల్పింగ్ హాండ్స్ వేములపల్లి స్వచ్ఛంద సంస్థ ఉపాధ్యక్షుడు మహమ్మద్ అబ్దుల్ రహీం, మహమ్మద్. బఖార్అలీ, సహాయకార్యదర్శులు మహమ్మద్ రషీద్, షేక్ లతీఫ్ , సభ్యులు ఇమామ్ షరీఫ్, అబ్దుల్ రెహమాన్, నుస్రత్ అలీ ,గులాంమహమ్మద్, నవీన్, ఖాన్ నవీద్ ,సోహెల్ మహమూద్ ,జానీ, హాజీ, జాహిరోద్దీన్ ,హమీద్ ,అజహార్, సమద్ ,అజ్మతుల్లా ,సాజిద్, తదితరులు పాల్గొన్నారు.



## పోచంపల్లి లో ఘనంగా దసరా ఉత్సవాలు

**భూదాన్ పోచంపల్లి, అక్టోబర్ 3 (జనంసాక్షి):** మండలం, పట్టణ కేంద్రంలో విజయదశమి పర్వదిన వేడుకలు గురువారం నాడు ఘనంగా జరిగాయి. దసరా సందర్భంగా పట్టణంలోని అన్ని దేవాలయాలు ఆధ్యాత్మిక వాతావరణంతో కళకళలాడాయి. భక్తుల రద్దీతో ఆలయాలు కిటకిటలాడాయి. పట్టణ కేంద్రంలోని అయ్యప్ప స్వామి దేవాలయ ప్రాంగణంలో అయ్యప్ప భక్త సమాజం ఆధ్వర్యంలో శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా దసరా ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన రావణాసుర దహనం భక్తులను ఆకట్టుకుంది. చిన్నారుల సంప్రదాయ నృత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ కార్యక్రమంలో పోచంపల్లి అర్బన్ బ్యాంక్ చైర్మన్ తడక రమేష్, మాజీ ఎంపీటీసీ కొట్టం కరుణాకర్ రెడ్డి, బీజేపీ జిల్లా నాయకులు ఎన్నాం శివకుమార్, నాయకులు కొయ్యడా శ్రీనివాస్, భక్త సమాజం సభ్యులు గుండు శ్రీరాములు, గంగపురం వెంకటేష్, శెట్టి శ్రీనివాస్, చిలువేరు బాలనరసింహ, పగిడిమర్రి రాజు, వనం రాము తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి కన్నుమూత

**○ఐదుసార్లు ఎమ్మెల్యేగా ఎన్నికైన ఆర్డీఆర్ ○ నేడు తుంగతుర్తిలో అంత్యక్రియలు**



**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):** మాజీ మంత్రి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, సూర్యాపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ రాంరెడ్డి దామోదర్‌రెడ్డి బుధవారం రాత్రి తుది శ్వాస విడిచారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన హైదరాబాద్‌లోని ఏఐజీ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ కన్ను మూశారు.నేడు తుంగతుర్తిలో ఆయన అంత్యక్రియలు జరగనున్నాయి.టైగర్ దామన్నగా పేరుగాంచిన మాజీ మంత్రి ఆర్డీఆర్ ఐదు సార్లు ఎమ్మెల్యేగా గెలుపొందారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మంత్రిగా కూడా పని చేశారు.రాంరెడ్డి దామోదర్ రెడ్డి ఖమ్మం జిల్లాలోని కామేపల్లి మండలం పాతలింగాల గ్రామంలో 1952 సెప్టెంబర్ 14న జన్మించారు.ఆయన కన్నుమూయడంతో సూర్యాపేట,తుంగతుర్తి నియోజకవర్గాలలో కాంగ్రెస్ పార్టీ పెద్ద దిక్కును కోల్పోయింది.హైదరాబాద్ నుండి శుక్రవారం సాయంత్రం జిల్లా కేంద్రంకు పార్థివదేహాన్ని తీసుకువచ్చి రెడ్ హౌస్ లో ప్రజలు, పార్టీ శ్రేణుల సందర్శనార్థం ఉంచారు.నేడు తుంగతుర్తిలో అంత్యక్రియలను నిర్వహించనున్నారు.గోదావరి జలాల సాధకుడిగా,ఉమ్మడి నల్లగొండ జిల్లా రాజకీయాలలో తనదైన ముద్రతో పేరుగాంచిన దామన్నకు కడసారిగా కన్నీటి వీడ్కోలు పలుకుతూ సూర్యాపేట పట్టణంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, దామన్న అభిమానులు భారీ ర్యాలీ నిర్వహించారు.దామన్నతో తమకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు.నాలుగు దశాబ్దాల పాటు ఎంత కష్ట కాలంలోనైనా కాంగ్రెస్ పార్టీని వీడకుండా కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు అండగా నిలిచిన ఆర్డీఆర్ కు ఘన నివాళులు అర్పించారు.ఆయన లేని లోటు తీర్చలేనిదని అన్నారు.



## శ్రీ పచ్చలకట్ట సోమేశ్వర స్వామి ఆలయంలో శమీ వృక్షం (జమ్మి చెట్టు) పూజా కార్యక్రమం

### ఆలయ కమిటీ చైర్మన్ కొల్లూరి రాజు

**భువనగిరి, అక్టోబర్ 3(జనం సాక్షి)** శ్రీ పచ్చల కట్ట సోమేశ్వర స్వామి ఆలయ సన్నిధిలో ఆలయ కమిటీ చైర్మన్ కొల్లూరి రాజు ఆధ్వర్యంలో ఆలయ ప్రధాన అర్చకులు కప్పగంతుల నాగరాజు శర్మ జమ్మి చెట్టుకు పూజా కార్యక్రమం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోలా శ్రీనివాస్ గుప్తా , సనాతన హిందూ దేవాలయాల పరిరక్షణ సమితి జిల్లా అధ్యక్షులు దేవరకొండ నరసింహ చారి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చల్ల గురుకుల రఘుబాబు,ప్రముఖ వ్యాపారవేత్త బచ్చు నరేందర్ గుప్తా , ఆలయ మాజీ కమిటీ చైర్మన్ కాలేరు వినోద్ కుమార్, ప్రస్తుతం ఆలయ కమిటీ ధర్మకర్తలు సోమ రవీందర్ రెడ్డి , బచ్చు రాజేంద్రప్రసాద్ , ఆలయ నిత్య దాతలు గంగరాజు సతీష్ బ్రదర్స్, ఈ కార్యక్రమంలో ఆలయ భక్తులు పోత్నాక్ శ్రీధర్ , పుట్ట గిరీష్ , సుదర్శన్, సంతోష్, నవీన్ గుప్తా, ముదిరాజ్ సంఘం నాయకులు మహటాము రవి , మాటూరి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



## వివేకానంద వృద్ధాశ్రమంకు బియ్యం పండ్లు అందజేత



**సూర్యాపేట (జనంసాక్షి):** సంతోషి కరుణామయి అమ్మ సేవా సమితి ఆధ్వర్యంలో వివేకానంద వృద్ధుల ఆశ్రమంకు బియ్యం, పండ్లు అందించినట్లు సంతోషి కరుణామయి అమ్మ సేవా సమితి కన్వీనర్ ఈగా దయాకర్ గుప్త తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మ కరుణామయి శ్రీవిజయేశ్వరీ మాత జన్మదినం సందర్భంగా విజయదశమి రోజు అమ్మ సేవా సమితి, సూర్యాపేట సభ్యుల సహకారంతో 10 వేల రూపాయలు విలువ గల బియ్యం, ఇడ్లీ రవ్వను వివేకానంద వృద్ధుల ఆశ్రమం యాజమాన్యంకు అందించి, వృద్ధులకు పండ్లు, బిస్కెట్ ప్యాకిట్స్ ను పంపిణి చేసినట్లు తెలిపారు.అమ్మ విజయేశ్వరీ మాత ఆశ్రమం పిఎస్ఆర్ నెల్లూరు జిల్లా పెంచలకోనలో ఉందని, అక్కడ అమ్మ ట్రస్ట్ ద్వారా ఏర్పాటు చేసిన స్కూల్ లో, కాలేజీలో, హాస్పిటల్ లో గిరిజనులకు,ఆర్థికంగా వెనుకబడిన వారికి ఉచితంగా విద్య, వైద్యం అందిస్తారని తెలిపారు.పెంచలకోన అమ్మ ఆశ్రమంలో త్రిశక్తి మాత, గాయత్రి మాత, భారతమాత మందిరాలలో నిరంతరం ఆధ్యాత్మిక, పూజా కార్యక్రమాలు నిర్వహిస్తారని తెలిపారు.ఈ కార్యక్రమంలో వివేకానంద వృద్ధుల ఆశ్రమం చైర్మన్ సవరాల సత్యనారాయణ, అమ్మ సేవా సమితి సభ్యులు మిర్యాల శివ కుమార్, గోపగాని గిరిధర్, గుడిపాటి అంజయ్య, మిర్యాల లలిత్ కుమార్, ఈగా విజయలక్ష్మి, మిర్యాల కవిత, కల్పన తదితరులు పాల్గొన్నారు.

## స్వాతంత్ర్య పోరాటంలో మహాత్మా గాంధీ పాత్ర సువర్ణాక్షరాలతో లిఖించదగినది..

### హాలియా పట్టణ ఆర్యవైశ్య సంఘ అధ్యక్షులు మంచుకొండ ప్రభాకర్



**హాలియా, అక్టోబర్ 3 జనంసాక్షి :** బ్రిటిష్ పాలకులకు వ్యతిరేకంగా భారత దేశ స్వాతంత్ర్యంకై సాగిన పోరాటానికి మహాత్మా గాంధీ నాయకత్వం వహించి నిర్వహించిన పాత్ర సువర్ణాక్షరాలతో లిఖించదగినదని హాలియా పట్టణ ఆర్యవైశ్య సంఘ అధ్యక్షులు మంచుకొండ ప్రభాకర్ అన్నారు. గాంధీ జయంతి పురస్కరించుకొని శుక్రవారం హాలియా సెంటర్ లో గాంధీ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నేటి యువత గాంధీజీ ఆశయాల సాధనకు కృషి చేయాలరి సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘ నాయకులు మిట్టపల్లి వాసులు, నల్గొండ జిల్లా ఆర్యవైశ్య సంఘం ఉపాధ్యక్షులు చీదళ్ల లింగయ్య, మంచుకొండ వెంకన్న, కొండూరు వెంకటేశ్వర్లు, వెంపటి శ్రీనివాసు, కొండూరు గణేష్, పి.శ్రీను, బచ్చు సతీష్, పాంపాటి వెంకటేశం, కొత్తూరు రామయ్య, కిరాణా అసోసియేషన్ అధ్యక్షులు చిట్టిపోలు శ్రీనివాసు తదితరులు పాల్గొన్నారు.

## పోచంపల్లిలో ఈ నెల 12న బీజేపీ చేరికల సభ



**భూదాన్ పోచంపల్లి, అక్టోబర్ 3(జనం సాక్షి):** భారతీయ జనతా పార్టీ భూదాన్ పోచంపల్లి మండలం, పట్టణ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం సమావేశం జరిగింది. ఈ సందర్భంగా పార్టీ నేతలు మాట్లాడుతూ అక్టోబర్ 12వ తేదీ ఆదివారం పోచంపల్లి పట్టణంలో బీజేపీ చేరికల సభ జరగనుందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీలకు చెందిన మాజీ ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో బీజేపీలో చేరనున్నారని తెలిపారు. ప్రధాని నరేంద్ర మోడీపై అభిమానంతో ఈ కార్యక్రమం అద్భుతంగా, ఘనంగా నిర్వహించనున్నట్లు నాయకులు పేర్కొన్నారు. ఈ సమావేశంలో పట్టణ శాఖ అధ్యక్షులు డబ్బికార్ సాహెష్ కుమార్, జిల్లా నాయకులు ఎన్నాం శివకుమార్, చిక్క కృష్ణ, ఎస్. రంగారెడ్డి, గంజి బసవలింగం, చెరుకు వెంకటేష్, మేకల చొక్కా రెడ్డి, ఏలే శ్రీను, తండా రమేష్ తదితరులు పాల్గొన్నారు.

### మాజీమంత్రి దామోదర్ రెడ్డి మృతి

# ఉమ్మడి జిల్లాకు తీరనిలోటు

## సల్కునూరు పిఏసిఏస్ చైర్మన్ గడ్డం స్పురధర్ రెడ్డి





**వేములపల్లి అక్టోబర్ 03 (జనంసాక్షి):** సుదీర్ఘ కాలం పాటు రాష్ట్ర తనదైన ముద్ర వేసుకున్న మాజీ మంత్రి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు రాంరెడ్డి దామోదర్ రెడ్డి మరణం ఉమ్మడి నల్లగొండ జిల్లా కు తీరని లోటని వేములపల్లి మండలం సల్కునూరు పిఏసిఏస్ చైర్మన్ గడ్డం స్పురధర్ రెడ్డి అన్నారు. శుక్రవారం సూర్యాపేటలో జరిగిన మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి అంత్యక్రియలలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా దామోదర్ రెడ్డి తో తనకున్న బంధుత్వం సన్నిహిత అనుబంధం ఎప్పటికీ మరువలేనిదన్నారు, రాజకీయాల్లోనే కాక వ్యక్తిగత జీవితంలోనూ ఆయన తనకు అందించిన స్ఫూర్తి, స్నేహం తన జీవితంలో మరుపురానిది మరువలేనిది ప్రత్యేకమైందని గుర్తుచేసుకున్నారు.ఐదు సార్లు శాసనసభ సభ్యుడిగా దామోదర్ రెడ్డి ప్రజలకు అందించిన సేవలు, జిల్లా అభివృద్ధి కోసం చేసిన కృషి చిరస్థాయిగా నిలిచిపోతుందని పేర్కొన్నారు. ఆయన లేని లోటు ఎప్పటికీ పూడ్చలేనిదని గడ్డం స్పురధర్ రెడ్డి తెలిపారు.ఈ కఠిన సమయంలో వారి కుటుంబ సభ్యులు, బంధువులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, భగవంతుడు దామోదర్ రెడ్డి పవిత్ర ఆత్మకు శాంతి చేకూర్చాలని గడ్డం స్పురధర్ రెడ్డి ప్రార్థించారు.

## ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఘనంగా దసరా ఉత్సవాలు

### ముఖ్యఅతిథిగా చౌటుప్పల్ సీఐ మన్మధ కుమార్



**చౌటుప్పల్, అక్టోబర్ 03: (జనం సాక్షి):** చౌటుప్పల్ మున్సిపాలిటీ చౌటుప్పల మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో దసరా ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చౌటుప్పల్ సీఐ మన్మధ కుమార్ విచ్చేసి దుర్గామాత అమ్మ వారికి ఘనంగా పూజలు నిర్వహించారు. అనంతరం రావణ దహనం జరిపారు. ఈ సందర్భంగా సీఐ మన్మధ కుమార్ మాట్లాడుతూ.. చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలో దసరా ఉత్సవాలు ఆర్య సంఘం ఆధ్వర్యంలో జరపడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమానికి మున్సిపాలిటీ ప్రజలు భారీ ఎత్తున తరలివచ్చి ఒకరికొకరు కలుసుకొని అలాయి బలాయి చేసుకుని తమ సంతోషాన్ని వ్యక్తపరిచారు. అందరిని ఒకచోట కలవడం బాగుందని సీఐ అన్నారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు కంశెట్టి చంద్రశేఖర్ గుప్తా, మున్సిపాలిటీ మాజీ చైర్మన్ వెన్ రెడ్డి రాజు, మాజీ సింగిల్ విండో చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి, మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం, ఒడుగు మల్లేష్ గౌడ్, గుజ్జుల సురేందర్ రెడ్డి, మొగుదాల రమేష్ గౌడ్, చౌటుప్పల్ ఎస్ఐలు యాదగిరి, అజయ్, భార్గవ్, ఆర్యవైశ్య సంఘం నాయకుడు మంచి కంటి భాస్కర్ గుప్త, సోమవారపు సత్తయ్య గుప్తా, దాచేపల్లి శ్రీనివాస్, నాంపల్లి శ్రీనివాస్, తడకమళ్ళ శ్రీనివాస్, నీలా రమేష్, నాంపల్లి రమేష్, సింగర్ కొండ శీను, సముద్రాల శీను వాస్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రీన్ రెస్టారెంట్,లాడ్జినీ ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే



**పి.ఏ.పల్లి,అక్టోబర్ 03(జనంసాక్షి)** రెస్టారెంట్ లో మెరుగైన సేవలు అందించినప్పుడే అందరి మన్ననలు పొందవచ్చునని జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు,మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు.శుక్రవారం పట్టణంలోని ముదిగొండ రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన గ్రీన్ రెస్టారెంట్, లాడ్జినీ అయన ప్రారంభించారు.ఈ సందర్భంగా గ్రీన్ రెస్టారెంట్,లాడ్జి యజమానికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాణ్యమైన ఆహారం అందించాలని కోరారు. ప్రతి ఒక్కరూ స్వయం శక్తితో ఎదగాలని అన్నారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ని గ్రీన్ రెస్టారెంట్, లాడ్జి యజమాన్యం సన్మానించారు.రెస్టారెంట్ కు వచ్చే వినియోగదారులను ఆకట్టు కునే విధంగా నాణ్యమైన ఆహారాన్ని అందించాలని వినియోగదారులను దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం నిర్దేశించిన సరళమైన ధరలకే రెస్టారెంట్ లో మంచి రుచికరమైన ఐటమ్స్ అందించాలని నిర్వాహకులకు సూచించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ చింతపల్లి సుభాష్, యువజన విభాగం కొండమల్లెపల్లి మండల అధ్యక్షుడు రమావత్ తులసిరామ్, శ్రీనివాస్ గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా దసరా సంబరాలు : భక్తిశ్రద్ధలతో శమీ పూజలు







**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):** చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా జరుపుకునే దసరా సంబరాలు గురువారం జిల్లా వ్యాప్తంగా అంబరాన్నంటాయి.పలు ప్రాంతాల్లో ఉండే వారంతా పండుగకు సొంత ఇళ్లకు తరలి రావడంతో గ్రామాలు కళకళలాడాయి.ఈ సందర్భంగా ఆయుధపూజ, నూతన వాహన పూజలు నిర్వహించారు.సాయంత్రం వేళ వివిధ ఆలయాలను దర్శించుకొని జమ్మి వృక్షానికి పూజలు చేసి ఒకరికి ఒకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు.సూర్యాపేట జిల్లా కేంద్రంలో మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్ రెడ్డి సునీత దంపతులు, తెలంగాణ టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, మాజీ రాజ్యసభ ఎంపీ బడుగు లింగయ్య యాదవ్, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ పెరుమాళ్ళ అన్నపూర్ణ తదితరులు దసరా ఉత్సవాలలో పాల్గొన్నారు.జిల్లా కేంద్రంలోని జమ్మిగడ్డలో గల మండల పరిషత్ కార్యాలయంలో శ్రీసంతోషిమాత దేవాలయం ఆధ్వర్యంలో గత 30 సంవత్సరాలుగా నిర్వహిస్తున్న శమీ పూజకు భక్తులు బారులు తీరారు. ప్రత్యేక క్యూ లైన్ ద్వారా వెళ్లి శమీ పూజలో పాల్గొని జమ్మి చెట్టుతో పాటు స్థానికంగా అన్ని దేవాలయాల వారు ఏర్పాటు చేసిన ఉత్సవ విగ్రహా దేవతమూర్తులను దర్శించుకున్నారు.శమీ మంత్రంతో రూపొందించిన కరపత్రాలపై భక్తులు తమ కోరికలు రాసుకొని జమ్మి చెట్టుకు కట్టారు.దసరా రోజున పాలపిట్ట చూడటం అనాదిగా వస్తున్న ఆచారం కావడంతో పాలపిట్టను తిలకించారు.వేద పండితులు భక్తులకు శమీ ఆకు అందజేసి ఆశీర్వదించారు. చిన్నారుల నుంచి పెద్దల వరకు పెద్ద ఎత్తున తరలిరావడంతో జమ్మిగడ్డ ప్రాంతమంతా జన సంద్రమై ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది.సంతోషిమాత దేవస్థానం ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్న కైలాస శంకర్ ల స్టేజి అలంకరణ జమ్మిగడ్డలో భక్తులకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.భక్తులు కైలాస శంకర స్వామి అమ్మవార్లను వేల మంది భక్తులు దర్శించుకొని తమ భక్తిని చాటుకున్నారు.

# ప్రతి ఒక్కరూ సుఖశాంతులతో జీవించాలని కోరుకుంటున్న

## దుర్గాదేవి శోభాయాత్రలో పాల్గొన్న డిసిసిబి డైరెక్టర్ మల్లిబాబు యాదవ్

**కామేపల్లి,అక్టోబర్3(జనంసాక్షి):** దుర్గాదేవి శరన్నవ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా తొమ్మిది రోజులు నిర్వహించిన దుర్గాదేవి పలు మండపాలలో కొలువై ఉండిన వరాత్రులు పూర్తి చేసుకుని, నవరాత్రులతోపాటు బతుకమ్మ సంబరాలును ప్రతి గ్రామము ప్రతి వీధి ఆనందోత్సాహాల మధ్య జరుపుకున్నారు. కామేపల్లి మండలంలోని పండితాపురం గ్రామంలో జరిగిన శోభాయాత్ర కార్యక్రమంలో పాల్గొన్న మాజీ జెడ్పిటిసి డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ పలు మండపాల వద్ద ప్రారంభించి ఉత్సాహంగా యువకులు మహిళ లతో కోలాటం డాన్సులు స్టెప్పులతో అలరించారు.ఈ సందర్భంగా మల్లిబాబు యాదవ్ మాట్లాడుతూ సృష్టిలో శక్తికి ధైర్యానికి ప్రతిరూపమైన అమ్మవారి కరుణాకటాక్షాల వల్ల పచ్చని పైరులతో పంటలు కళకళలాడాలని,ప్రతి ఒక్కరూ సుఖశాంతులతో జీవించాలని కోరుకుంటున్నట్లుగా,దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు.దసరా పండుగ అంటేనే ప్రతి ఒక్కరికి ఎంతో ఆనందకరమైన పండుగని, విద్యార్థులకు దాదాపు 15 రోజులు దాకా సెలవులు రావడం వలన బంధువులు అమ్మమ్మల ఇండ్లకు వెళ్లి సంతోషంగా గడుపుతారని హర్షం వ్యక్తం చేశారు. దసరా పండుగకు ఒక ప్రత్యేకత ఉందని చెడుపై మంచి విజయం సాధించిన రోజు అని.పురాణాల ప్రకారం దుర్గాదేవి మహిషాసురుడు అనే రాక్షసుడిని సంహరించడం వలన ఆరోజు విజయదశమి కావడం వలన మనం ఉత్సవం జరుపుకుంటున్నామని, అంతేకాకుండా విజయదశమి రోజుననే శ్రీరాముడు రావణాసురుని సంహరించాడని,అదే విజయదశమి రోజున పాండవులు జమ్మి చెట్టుపై దాచిన తమ ఆయుధాలను విజయదశమి రోజున పూజ చేయడం వలన అప్పటివరకు రహస్యంగా ఎవరికీ కనిపించకుండా ఉన్న ఆయుధాలు తిరిగి తమ చేతులకు రావడం వలన యుద్ధం చేయటం వలన గెలుపు సాధించారు. పురాణాలలో ఏ కథలో ఎలాంటిది ఉన్నప్పటికీ సారాంశం మాత్రం చెడుపై మంచి తప్పక ఎప్పుడైనా గెలుస్తుంది అని దాని అర్థం అని తెలిపారు.ఈ సందర్భంగా గ్రామాలలోని మహిళలు యువతులు యువకులు,ప్రజలు భారీ ఎత్తున శోభాయాత్రలో పాల్గొన్నారు.ఈ కార్య క్రమంలో మేకల మల్లికార్జునరావు,శీలం పుల్లయ్య ఎస్.కె రబ్బానీ పాషా దేరంగుల తిరపయ్య రాయల నాగ శంకర్ భూక్య నాగేంద్రబాబు,బాదావత్ నాగరాజు,బానోతు ముత్తయ్య,బోడ నాగు, గుగులోతు కిషన్,







బానోతు సీతారాములు,రాయల వెంకన్న,పాడి బండ్ల ప్రసాదు,బానోతు వీరనాగులు, బండి ఉపేందర్ బానోతు శ్రీను, మేకల మహేష్,మేకల లక్ష్మీనారాయణ,తురక బిక్షం,బండి ఎల్లయ్య, బత్తుల ఉపేందర్,గొడుగు సాయి,బత్తుల ఎల్లయ్య తదితరులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

# సమాజానికి మహాత్మా గాంధీ సిద్ధాంతాలు అవసరం




**కోదాడ, అక్టోబర్ 03(జనంసాక్షి):** నేటి సమాజానికి జాతిపిత మహాత్మా గాంధీ సిద్ధాంతాలు అవసరమని, మరియు విద్యార్థులు, యువత మహాత్మా గాంధీని ఆదర్శంగా తీసుకోని ఆయన ఆశయాలను ముందుకు తీసుకుపోవాలని సత్యమేవ జయతే సేవాసమితి వ్యవస్థాపక అధ్యక్షుడు నాదెళ్ళ బాలకృష్ణ అన్నారు. గురువారం సత్యమేవ జయతే సేవా సమితి ఆధ్వర్యంలో జయంతి వేడుకలను స్థానిక బస్టాండ్ సెంటర్లో గల మహాత్మా గాంధీ విగ్రహం వద్ద విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నిర్వహించడం జరిగింది. అనంతరం నాదెండ్ల బాలకృష్ణ మాట్లాడుతూ సత్యాగ్రహ, అహింసా పద్ధతుల ద్వారా బ్రిటిష్ వారి నుండి భారతదేశానికి స్వాతంత్రం సాధించడంలో గాంధీ అనుసరించిన పద్ధతులు చాలా గొప్పవని గ్రామ స్వరాజ్యానికి ప్రాధాన్యత ఇవ్వాలని పేర్కొన్నారు. 2013 లో అప్పటి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే చందర్ రావు లు ఈ విగ్రహాన్ని ప్రారంభించారు. అప్పుడు మంత్రి పాత నేషనల్ హైవే రోడ్డును మహాత్మా గాంధీ రోడ్డుగా మారుస్తామని హామీ ఇచ్చారు కానీ ఇంతవరకు మారలేదని అన్నారు. ప్రజా ప్రతినిధులకు ఎన్నిసార్లు వినతి పత్రాలు ఇచ్చిన నామకరణం చేయడం లేదని పట్టణ ప్రజలు, ప్రజాసంఘాల నాయకులు వాపోతున్నారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి ఎండి సలీం షరీఫ్, జానకి రామయ్య, సత్యాన్వేషణ మండలి చైర్మన్ సురేంద్రబాబు,కోతుంబాకా భాస్కర్, చందా శ్రీనివాసరావు,గుండా మధుసూదన్,గౌతమి, అరుణ రత్నదీప, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా దుర్గాదేవి నిమర్జన శోభయాత్ర

**సంస్థాన్ నారాయణపురం. అక్టోబర్ 3.(జనంసాక్షి):** దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ప్రతిష్టించిన దుర్గాదేవి నిమర్జన శోభాయాత్ర కార్యక్రమం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలోని కుమ్మరి వీధిలో ప్రతిష్టించిన దుర్గాదేవిని భక్తిశ్రద్ధలతో కోలాట ఆటలతో శోభాయాత్ర కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు వేసిరెడ్డి సంతోష్ రెడ్డి, చిలువేరు శ్రీనివాస్,చిలువేరు సురేష్,చిలువేరు కుమార్, చిలువేరు సురేష్, చిలువేరు సంజీవ చిలువేరు సంపత్ కుమార్, చిలువేరు అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గ వ్యాప్తంగా దేవి నిమజ్జన కార్యక్రమం

**కోదాడ, అక్టోబర్ 3 (జనంసాక్షి):** కోదాడ నియోజకవర్గ వ్యాప్తంగా వివిధ గ్రామాలలో, పట్టణాలలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా ప్రజలు నిర్వహించారు.తొమ్మిది రోజులు నవరాత్రి ఉత్సవాలు ముగిసిన తర్వాత దేవి నిమజ్జన కార్యక్రమాలు వైభవంగా నిర్వహించారు. అమ్మవారి విగ్రహాలు ఊరేగింపు శుక్రవారం కన్నుల పండుగగా జరిగింది. మహిళలు పెద్ద ఎత్తున తరలివచ్చి కోలాటాలతో అమ్మవారి పాటలు పాడుతూ, డప్పు వాయిద్యాల మధ్య అమ్మవారిని ఊరేగిస్తూ వీడ్కోలు పలికారు.





### ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో

## గాంధీ,శాస్త్రిల జయంతి వేడుకలు

**కోదాడ, అక్టోబర్ 3 (జనంసాక్షి):** కోదాడ పట్టణంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మహాత్మా గాంధీ, లాల్ బహుదూర్ శాస్త్రిల జయంతి వేడుకల సందర్భంగా పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం పిసిసి ప్రతినిధి చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి,జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావులు మాట్లాడుతూ దేశ స్వతంత్ర ఉద్యమంలో మహాత్మా గాంధీ పాత్ర కీలకమని పేర్కొన్నారు. సత్యం, అహింస, ధర్మం అనే మార్గంలోనే చివరి వరకు నడిచారని, నేటి యువత ఆయనను ఆదర్శంగా తీసుకొని వారు చూపిన బాటలో నడవాలి అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు పారా సీతయ్య, ఎర్నెని బాబు, గంధం యాదగిరి,బాల్ రెడ్డి, పాలూరి సత్యనారాయణ, పిడతల శ్రీను, అలీ భాయ్, బాగ్దాద్, భాజాన్, ముస్తఫా, సూర్యనారాయణ, పాండు, పుల్లయ్య, ప్రసాద్, షఫీ, ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.

# దామోదర్ రెడ్డి మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు

కోదాడ, అక్టోబర్ 3 (జనం సాక్షి): మాజీ మంత్రి దామోదర్ రెడ్డి మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు అని పీసీసీ ప్రతినిధి చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావులు అన్నారు. గురువారం కోదాడ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో దామోదర్ రెడ్డి మృతి పట్ల సంతాపం తెలిపారు.కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ఆయన చేసిన సేవలను స్మరించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు పారా సీతయ్య, ఎర్నెని బాబు, గంధం యాదగిరి,బాల్ రెడ్డి, పాలూరి సత్యనారాయణ, పిడతల శ్రీను, అలీ భాయ్, బాగ్దాద్, భాజాన్, ముస్తఫా, సూర్యనారాయణ, పాండు, పుల్లయ్య, ప్రసాద్, షఫీ, ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.

### దసరా పండుగ సందర్భంగా

## పేదలకు కొత్తబట్టలు పంపిణీ



**వేములపల్లి , మాడ్గులపల్లి అక్టోబర్ 03 (జనంసాక్షి):** దసరా పండుగ సందర్భంగా తమతో పాటు సమాజంలోని పేదలు సుఖ సంతోషాలతో కుటుంబ సమేతంగా పండుగ జరుపుకోవాలని సంకల్పంతో వేములపల్లిమండలం.ఆమనగల్లు గ్రామంలో టివిటిఫౌండేషన్ తోపాటు,మాడ్గులపల్లి మండలం ఇసుక బావిగూడెం గ్రామానికి చెందిన సామాజిక వేత్త నల్లగొండ ఎస్ పి టి మార్కెట్ లోని పుట్ట బ్రదర్స్ అధినేత ,తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం నల్లగొండ పట్టణ అధ్యక్షుడు పుట్ట వెంకన్న గౌడ్ మున్సిపల్ సిబ్బందికి దసరా పండుగ ను పురస్కరించుకొని కొత్త దుస్తులు పంపిణీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా టివిటి ఫౌండేషన్ చైర్మన్ తాళ్ల వెంకటేశ్వర్లు, బీసీ సంక్షేమ సంఘం నల్లగొండ పట్టణ అధ్యక్షుడు పుట్ట వెంకన్న గౌడ్ లుమాట్లాడు తూ సామూహికంగా సంతోషంగా జరుపుకునే దసరా వేడుకను పేదరికంతో ఎవరు ఇబ్బంది పడవద్దునే ఉద్దేశంతో పేదలకు అవసరమైన నిత్యవసర సరుకులు అందించడం తోపాటు పండుగకు కొత్త బట్టలు కొనుక్కోలేని పరిస్థితిలో ఉన్న నిరుపేదలను గుర్తించి దుస్తులు పంపిణీ చేయడం జరిగిందన్నారు. భవిష్యత్తులో గ్రామంలోని ప్రతి ఒక్కరికి.టి వి టి ఫౌండేషన్ ఆధ్వర్యం లో అవసరమైన సేవలను అందిస్తామ న్నారు. వృద్ధుల నిరుపేదలకు ఎలాంటి అవసరాల కైనా తోడుంటానని తెలిపారు.ఈ కార్యక్రమంలో టివిటి ఫౌండేషన్ సభ్యులు గ్రామ ప్రముఖులు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆర్యవైశ్య కార్పొరేషన్ కి నిధులు కేటాయించాలి

## మధిర మండల ఆర్యవైశ్య సంఘం



**మధిర, అక్టోబర్ 03 (జనంసాక్షి):** మధిర శాసనసభ్యులు, తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు, రాష్ట్ర ఆర్థిక శాఖ మాత్యులు మల్లు భట్టి విక్రమార్క ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య మహాసభ గౌరవ అధ్యక్షులు వనమా వేణుగోపాలరావు (సూరి) నివాసానికి బ్రేక్ ఫాస్ట్ మీటింగ్ కు విచ్చేసిన సందర్భంగా మధిర మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు చారుగుండ్ల నరసింహమూర్తి,ఆర్యవైశ్య కార్పొరేషన్ కు నిధులు కేటాయించాలని విజ్ఞాపన చేయటం జరిగింది. శుక్రవారం వనమ సూరి నివాసంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క బ్రేక్ఫాస్ట్ చేసిన అనంతరం జరిగిన సమావేశంలో ఆర్యవైశ్య ప్రముఖులు ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేసి పేద, మధ్యతరగతికి చెందిన ఆర్యవైశ్యులకు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందేందుకు సహకారం అందించాలని కోరారు. కార్యక్రమంలో వైరా వర్తక సంఘం అధ్యక్షులు వనమా విశ్వేశ్వరరావు, నూకల శ్రీనివాసరావు, మిట్టపల్లి సత్యం బాబు, కొల్లా రాంబాబు, మధిర మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రంగా హనుమంతరావు, మధిర టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వి ం ం ా య ల వెంకటరమణ గుప్తా, దేవిశెట్టి రంగారావు, మండల ఆర్యవైశ్య సంఘం ప్రధాన కార్యదర్శి కాజా చక్రధర్ రావు, కోశాధికారి చేడే రామకోటేశ్వరరావు, మధిర టౌన్ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు వనమా కిరణ్ కుమార్, కోశాధికారి వేములపల్లి శ్రీనివాసరావు, మాజీ మండల అధ్యక్షులు పల్లపోతు ప్రసాదరావు, కుంచం కృష్ణారావు, నేరెళ్ళ శ్రీనివాసరావు, కాజా శ్రీనివాసరావు, ఇరుకుళ్ళ సురేష్, వనమా పూర్ణచంద్రరావు, కళ్యాణ మండపం అధ్యక్షులు కురువెళ్ల కృష్ణ, ప్రధాన కార్యదర్శి నాళ్ళ శ్రీనివాసరావు, కొల్లా శ్రీనివాసరావు మాధవరపు నాగేశ్వరరావు, చెడే అర్జున్, కోనా శ్రీనివాసరావు, చిన్నం శ్రీనివాసరావు, ధరణి, నంబూరు శ్రీరామ్మూర్తి, చలువాది కృష్ణమూర్తి ఆర్టీసీ, వేములపల్లి మల్లికార్జునరావు, వేముల నవీన్, కేతేపల్లి రామ్మోహన్ రావు, దొడ్డా శ్రీనివాసరావు, బవిరిశెట్టి సీతారాములు, చెడే సీతారాములు, జల్లా రాధాకృష్ణమూర్తి తదితర ఆర్యవైశ్య ప్రముఖులు పాల్గొన్నారు.



## రాబోయే స్థానిక ఎలక్షన్ల గురించి బిజెపి పార్టీ ఆఫీసులో మండల సమావేశం

**ఖమ్మం, అక్టోబర్ 03 (జనంసాక్షి):** చింతకాని బీజేపీ మండల పార్టీ ఆఫీసులో మండల అధ్యక్షులు కొండా గోపి ఆధ్వర్యంలోరాబోయే స్థానిక సంస్థల ఎలక్షన్లు దృష్టిలో పెట్టుకొని మండల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కొండా గోపి మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎలక్షన్స్ లో అన్ని ఎంపీటీసీ, జడ్పీటీసీ మరియు గ్రామ పంచాయతీ, వార్డ్ నెంబర్స్ గా స్థానాలలో పోటీ చేయాలని కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో మద్దినేని వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి గోదా మంగయ్య, అధ్యక్షులు బక్క సత్తిమూర్తి,మాజి అధ్యక్షులు ఆలస్యం వీరప్రసాద్, %ఎష్ట్ర% కృష్ణా,నాయకులు కోరిపెల్లి శ్రీను, అనగాని రామారావు, చెన్నూరి నాగచారి, షేక్ సిద్దుమియా, కోట సికిందర్,నరసింశెట్టి కృష్ణా య్య, చింతలా తతారావు,సిధార్ధ, హేమంత్, బల్లి పిచ్చరావు, దేశాన్ని గోపాలరావు,శ్రీనివాసరెడ్డి, వేముల ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

### స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థుల విజయం కోసం

# సమిష్టిగా కృషి చేయాలి

## మాజీ ఎమ్మెల్యే సండ్రవెంకట వీరయ్య



**కల్లూరు అక్టోబర్ 03(జనం సాక్షి)...** ఎంపీటీసీ జడ్పిటిసి సర్పంచ్ స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థుల విజయానికి పార్టీ శ్రేణులంతా సమన్వయంగా వ్యవహరిస్తూ ఐక్యంగా కృషి చేయాలని సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.కల్లూరు లోని డిఎన్ పి ఫంక్షన్ హాల్ లో శుక్రవారం బిఆర్ఎస్ మండల ముఖ్య నాయకులు , కార్యకర్తలు అభిమానుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించేందుకు శక్తి వంచన లేకుండా ప్రతి కార్యకర్త నిబద్ధతతో పనిచేయాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ పాలనలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఈ విషయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లి, కాంగ్రెస్ ప్రభుత్వ తీరును ప్రజలకు వివరించాలని కార్యకర్తలకు సూచించారు. గ్రామ స్థాయిలో పార్టీ బలోపేతానికి నిబద్ధతతో పనిచేయాలని, అందరూ కలిసికట్టుగా ముందడుగు వేస్తే విజయాన్ని సాధించగలమని సండ్ర వెంకట వీరయ్య అన్నారు. ఈ సందర్భంగా కల్లూరు మండల పరిధిలోని లక్ష్మీపురం(రాళ్ల బంజర) గ్రామానికి చెందిన పలు కుటుంబాలు టిఆర్ఎస్ పార్టీలో చేరగా వారికి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య బీఆర్ఎస్ పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసిలు కట్టా అజయ్ కుమార్. లక్కినేని రఘు, మేకల కృష్ణ, మాజీ ఎంపీపీ బీ రవెల్లి రఘు, మాజీ సర్పంచులు సింగిశాల పద్మ ప్రసాద్, గొల్ల మందల ప్రసాద్, నందిగామ భూక్య మాన్సింగ్. రావి సూర్యనారాయణ, గంగవరపు వెంకటేశ్వరరావు, సొసైటీ అధ్యక్షులు పాలెపు రామారావు, చావా వెంకటేశ్వరరావు, బోబోలు లక్ష్మణరావు, పెదకంటి రామకృష్ణ, పెద్ద బోయిన మల్లేశ్వరరావు బొక్క వెంకటేశ్వరరావు, కొరకొప్పు ప్రసాద్. కొంగల లేహం శీలంశెట్టి కిరణ్ కుమార్, కళ్యాణ్ కిషోర్, ఏనుగుల అంజి పలువురు కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### రామన్నపేట కాలనీలో

# అయ్యప్పలకు అన్నదానం

**ఖమ్మం, (జనంసాక్షి):** నగరంలోని 60వ డివిజన్ రామన్నపేట కాలనీ లో శుక్రవారం అయ్యప్పలు మాల ధారణ చేశారు. మాల ధారణ తొలి రోజు పురస్కరించుకుని రామన్నపేట కాలనీలోని బొమ్మ స్వామి గుడి లో గొలుసుల తిరుమలరావు గురుస్వామి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా 1వ డివిజన్ కైకొండాయిగూడెం కాంగ్రెస్ పార్టీ నాయకుడు నాగటి ఉపేందర్ ఆధ్వర్యంలో స్వాములకు అన్నదానం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... అయ్యప్ప మాలధారణ అనేది భక్తి, నియమాలు, శుద్ధతకు ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. భక్తులు స్వామి నియమాలు పాటించి విజయవంతంగా దైవ దర్శనానికి వెళ్లాలని ఆకాంక్షించారు.



# బతుకమ్మ వేడుకల్లో అపశృతి

## ఉపాధ్యాయుడు వేముల శ్రీనివాస్ మృతి

**కల్లూరు అక్టోబర్ 03 (జనంసాక్షి):** కల్లూరు మున్సిపాలిటీ పరిధిలోని కప్పల బంధం గ్రామంలో బతుకమ్మ ఊరేగింపువేడుకల సందర్భంగా బతుకమ్మలను అలంకరించిన ట్రాక్టర్ రివర్స్ చేస్తూ శంకుస్థాపన దిమ్మని ఢీకొట్టడంతో ప్రభుత్వ ఉపాధ్యాయుడు వేముల శ్రీనివాస్ (48) పై పడి మృతి చెందాడు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.కప్పల బంధం గ్రామానికి చెందిన వేముల శ్రీనివాస్ గురువారం రాత్రి ఇంటి ముందు కుటుంబీకులతో కూర్చుని బతుకమ్మ సంబరాలను చూస్తున్నాడు. ఈనేపద్యంలోబతుకమ్మలతో అలంకరించిన ట్రాక్టర్ పురవీధుల్లో ఊరేగిస్తున్నటువంటి సందర్భంలో ట్రాక్టర్ రివర్స్ చేస్తుండగా గ్రామంలో సీసీ రోడ్డు శంకుస్థాపన కోసం నిర్మించిన దిమ్మెను ఢీ కొట్టడంతో శ్రీనివాస్ పై విరిగిపడింది .దీంతో శ్రీనివాస్ కు తీవ్ర గాయాలు అయ్యాయి. చికిత్స నిమిత్తం ఖమ్మం తరలించగా చికిత్స పొందుతూ శుక్రవారం తెల్లవారుజామున మరణించారు. శ్రీనివాస్ రఘునాథ బంజర ప్రాథమికొన్న ఉన్నత పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయ పనిచేస్తూ ప్రస్తుతం డిప్యూటేషన్ పై కల్లూరు లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తున్నాడు. మృతునికి భార్య స్వాతి కుమారుడు కుమార్తె ఉన్నారు. విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు, గ్రామ ప్రజలు శోకసంద్రంలో మునిగిపోయారు.ప్రజా ప్రతినిధులు స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, ఏఎంసీ చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి, భాగం ప్రభాకర్ , యుటిఎఫ్ మండల అధ్యక్ష కార్యదర్శులు రాయల్ నాగేశ్వరరావు కే విజయ్ కుమార్ మండల కమిటీ సభ్యులు యుటిఎఫ్ సభ్యులు కడసారి శ్రీనివాస్ భౌతికకాయాన్ని సందర్శించి నివాళు లర్పించారు. అదేవిధంగా పలు ఉపాధ్యాయ



సంఘాలు వేముల శ్రీనివాస్ భౌతిక అయన సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించారు. ఉపాధ్యాయ సంఘాలు ప్రగాఢ సానుభూతి తెలిపారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎస్సై డి హరిత తెలిపారు.